www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 204 | హైదరాబాద్ | శనివారం | 15-11-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల

తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్




రాష్ట్ర నిరుద్యోగులకు తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు(TSLPRB) శుభవార్త చెప్పింది. శుక్రవారం 60 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో సైంటిఫిక్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్, లేబొరేటరీ టెక్నీషియన్, లేబొరేటరీ అటెండెంట్ పోస్టులున్నాయి. అభ్యర్థులు ఈ నెల 17 ఉదయం 8 గంటల నుంచి డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల వరకు వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అర్హతలతో పాటు పూర్తి వివరాలకు వెబ్సైట్ను సందర్శించాలని తెలిపింది. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం https://www.tgprb.inలో చూడాలని అధికారులు తెలిపారు.

## బిహార్‌లో ఎన్డీయే సునామీ



**203 స్థానాలు గెలుచుకొని జయకేతనం**

**చతికిలపడ్డ మహాగట్ బంధన్**

**నితీశ్ కుమార్‌కు దక్కిన మహిళా ఆదరణ**

**డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్న జనం**

నేషనల్‌బ్యూరో బ్యూరో, సిద్దిపేట పవర్ :

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శుక్రవారం పూర్తిగా వెల్లడయ్యాయి. బీజేపీ నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య సంఘం (ఎన్‌డీఏ) 243 స్థానాల్లో 203 స్థానాలు గెలుచుకుని ఘన విజయం సాధించింది. 2020లో 125 స్థానాలతో సన్నిహితంగా గెలిచిన ఎన్‌డీఏ ఈసారి భారీ మెజారిటీతో అధికారాన్ని నిలబెట్టుకుంది. బీజేపీ 91 స్థానాలు, జేడీ(యూ) 81 స్థానాలు, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) 21 స్థానాలు, హిందుస్తానీ అవామ్ మోర్చా 4 స్థానాలు మరియు ఇతరులు 6 స్థానాలు గెలుచుకున్నాయి. మహాగట్‌బంధన్ కేవలం 42 స్థానాలకు పరిమితమైంది, ఇందులో ఆర్‌జేడీ 27, కాంగ్రెస్ 4, లెఫ్ట్ పార్టీలు 8 మరియు ఏఐఎంఐఎం 3 స్థానాలు గెలుచుకున్నాయి. ఎన్‌డీఏ ఓటు షేర్ 47.2 శాతంగా (2020లో 37 శాతం) పెరగగా, మిగతా 2లో




## ఓటమితో కుంగిపోం

### గోడకు కొట్టిన బంతిలా వెనక్కి వస్తం

ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే ఉంటాం

ఈ ఓటమి మమ్మల్ని బలంగా నిలబెడుతుంది

ప్రజా సమస్యలపై పోరాడుతాం.. మళ్లీ తిరిగి పుంజుకుంటాం

గులాబీ పార్టీ క్యాడర్‌కు ధన్యవాదాలు

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి వచ్చినప్పటికీ, బీఆర్‌ఎస్‌లో నిరాశకు తావులేదని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా పార్టీ పోషిస్తున్న పాత్రను ప్రజలు గమనించారని, ఈ ఓటమి తమను మరింత బలంగా నిలబెడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమిపై పూర్తి స్థాయి ఆత్మపరిశీలన చేసి, భవిష్యత్ వ్యూహాన్ని సరిచేసుకుంటామని కూడా సంకేతాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యల్లో రెండు అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొదటిది – ఈ ఎన్నికలో జరిగిన అక్రమాలపై పార్టీ ఇంకా పోరాటం కొనసాగించబోతోంది. అభ్యర్థి సొంత తమ్ముడికి మూడు ఓట్లు ఉన్నాయన్న ఆరోపణను ఆధారాలతో ఎన్నికల కమిషన్ మరియు కోర్టులో ముందుకు తీసుకెళ్తామని ఆయన మరోసారి స్పష్టం చేశారు. అంటే, ఈ ఓటమి తర్వాత కూడా రాజకీయంగానూ, న్యాయపరంగానూ బీఆర్‌ఎస్ పోరాటం కొనసాగుతుందని సూచించారు. పార్టీ అంతర్గత ఐక్యతపై, కార్యకర్తల మనోబలంపై కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. హరీశ్ రావు, రవీందర్ రావులు వ్యక్తిగత మిగతా 2లో



## 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

### నిజమైన ఎగ్జిట్ పోల్స్..

సెగ్మెంట్ చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ

ఫలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం

కేటీఆర్ వన్ మ్యాన్ షో అట్టర్ ఫ్లాప్

కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల మద్దతు

ఫలించిన పోల్ మేనేజ్‌మెంట్ వ్యూహం

చతికిల పడ్డ భారతీయ జనతా పార్టీ

## బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారు



**జూబ్లీహిల్స్ ఫలితంపై కాంగ్రెస్‌లో సంబరాలు**

**బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారు: సీతక్క**

**లోకల్ బీసీ నాయకుడు నవీన్ యాదవ్‌కే ప్రజల మద్దతు**

తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుతో ఆ పార్టీ నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఫలితాలపై మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక రాజకీయాలన్నీ ప్రజలకు స్పష్టంగా తెలుసు మిగతా 2లో

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయకేతనం

తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు 2023తో పోలిస్తే తక్కువ ఓట్లు సాధించారు. ముఖ్యంగా బీజేపీ డిపాజిట్ కోల్పోవడం గమనార్హం. పట్టణ ఓటర్లలో రెండు పార్టీల ప్రభావం తగ్గినట్లు ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

**వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్**

కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే మిగతా 2లో

## రెండేండ్ల పాలనకు ప్రజాతీర్పు

కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి

ప్రజల మద్దతు మాకు ఉంది


ఫేక్ సర్వేలు, ప్రచారాలు ఆపాలి

హైదరాబాద్ నుంచి ఎంతో ఆదాయం వస్తోంది

ఈ నగరాన్ని మరింత బాగా తీర్చిదిద్దుతాం

జూబ్లీహిల్స్ ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

02



## బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని వెంటనే మార్చండి

కాంగ్రెస్ తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేసిందన్న రాజాసింగ్


బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని ఆరోపణ

ఈ ఓటమిపై బీజేపీ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న

కాంగ్రెస్ నాయకులను చూసి బీజేపీ నాయకులు నేర్చుకోవాలని సూచన

కిషన్ రెడ్డి, సంజయ్, లక్ష్మణ్‌లు బీజేపీ భ్రష్టుపట్టిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు

02



## అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారన్న టీపీసీసీ చీఫ్

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమన్న మహేశ్ కుమార్ గౌడ్

రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి చోటు లేదన్న మహేశ్ కుమార్ గౌడ్



02

## MMC అంటే ముస్లిం మావోయిస్టు కాంగ్రెస్


బీహార్ విజయంతో బెంగాల్‌కు లైన్ క్లియర్..

కాంగ్రెస్ MMC పార్టీగా మారింది..

బీహార్‌లో జంగిల్‌రాజ్ ఎప్పటికీ తిరిగిరాదు

కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల దృక్పథం లేదు

భవిష్యత్తులో కాంగ్రెస్‌లో మరో పెద్ద చీలిక సంభవించే అవకాశం ఉంది



నేషనల్‌బ్యూరో బ్యూరో, సిద్దిపేట పవర్ :

ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో బీహార్ విజయోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల తర్వాత అనేక రాష్ట్రాల్లో అద్భుత విజయాలు సాధించామని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ కొన్ని దశాబ్ధాలపాటు మిగతా 2లో

# ఓటమితో కుంగిపోం

**మొదటిపేజీ తరువాయి**

విషాదాలు ఎదుర్కొన్నప్పటికీ పార్టీ కోసమే పని చేశారని ప్రస్తావించడం ద్వారా, బీఆర్ఎస్‌లో నాయకత్వం ఎంత కట్టుబడి ఉందో ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేశారు. సోషల్ మీడియా సైన్యం పనిచేసిన తీరును కూడా ప్రత్యేకంగా ప్రశంసించడం, యువతలో పార్టీపై నిబద్ధతను పెంపొందించే ప్రయత్నంగా చెప్పాలి. కేటీఆర్ చేసిన మరో కీలక వ్యాఖ్య "గెలవాల్సింది పార్టీలు కాదు, ప్రజలు" అని కేసీఆర్ చెప్పే మాటను గుర్తు చేయడం. ఇది బీఆర్ఎస్ ప్రస్తుతం నడుస్తున్న రాజకీయ సందేశాన్ని మరోసారి బలపరిచే ప్రయత్నం. ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని ఆయన ప్రకటించడం, రాబోయే రోజుల్లో పార్టీ ఆగ్రెసివ్ ఆపోజిషన్ పాత్ర పోషిస్తుందనే సంకేతం. మొత్తానికి, జూబ్లీహిల్స్ ఓటమి బీఆర్ఎస్‌కు ఒక ఎదురుదెబ్బ అయినా, దాన్ని ఆత్మవిమర్శ, పునర్వ్యవస్థీకరణ అవకాశంగా మార్చుకునే ప్రయత్నంలో పార్టీ కనిపిస్తోంది. ఓటమి నుంచి తిరిగి లేచే రబ్బర్ బాల్ ఉదాహరణతో కేటీఆర్ ఇచ్చిన సందేశం, కార్యకర్తలకు మానసిక బలాన్ని ఇస్తోంది.




# బిహార్‌లో ఎన్డీయే సునామీ

**మొదటిపేజీ తరువాయి**

మహాగట్‌బంధన్ ఓటు షేర్ 37.3 శాతానికి (2020లో 40.1 శాతం) తగ్గింది. ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ ఈ విజయాన్ని మహిళా సాధికారతకు ఆపాదించారు. మహిళలకు రూ.10,000 నగదు బదిలీ, లక్షపతి దీది యోజన, సైకిల్ పథకం వంటి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చేరాయని ఆయన అన్నారు. "టైగర్ అబ్బీ జిందా హై!" అంటూ నీతీష్ ఉత్సాహం వ్యక్తం చేశారు. మహిళల ఓటర్ టర్నౌట్ 71.6 శాతానికి చేరుకోవడం ఎన్‌డీఏకు కీలకమైంది. ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేస్తూ, బీహార్ ప్రజలు వికాస్‌కు మరోసారి ముద్ర వేశారని, నీతీష్ నాయకత్వంలో బీహార్ మరింత ఎదుగుతుందని అన్నారు. మహాగట్‌బంధన్ పరాజయానికి తేజస్వి యాదవ్ ఆలస్య ప్రచారం, 'మై బహిన్ మాన్ యోజన' (రూ.30,000 వాగ్దానం) అమలు లేకపోవడం, అంతర్గత ఫ్రెండ్లీ ఫైట్స్ వల్ల ఓట్ల విభజన, లాలూ యాదవ్ 'జంగిల్ రాజ్' భూతం, ప్రశాంత్ కిషోర్ జన సురాజ్ పార్టీ (3.5 శాతం ఓట్లు) చీల్చడం ప్రధాన కారణాలుగా నిలిచాయి. తేజస్వి యాదవ్ ఓటమి ఒప్పుకుంటూ ప్రజల తీర్పును గౌరవిస్తామని, మళ్లీ పునరుద్ధరణ చేస్తామని ప్రకటించారు.


**మరోసారి నితీశ్ కుమార్ సీఎం...**

నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా కొనసాగనున్నారు. బీజేపీ బిహార్‌లో తన ఆధిపత్యాన్ని బలపరుచుకుంది. ఈ ఫలితాలు 2029 లోక్‌సభ ఎన్నికలకు ఎన్‌డీఏకు బలమైన బేస్‌ను అందించాయి. ఆర్‌జేడీలో నాయకత్వ సంక్షోభం ఊపందుకోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీహార్ రాజకీయాలు ఇక కులం, వెల్ఫేర్, మహిళా ఓటు సమీకరణ సూత్రంపై నడుస్తాయని ప్రొఫెసర్ రాజేష్ కుమార్ అన్నారు.



## బీజేపీ రాష్ట నాయకత్వాన్ని
# వెంటనే మార్చండి

- కాంగ్రెస్ తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేసిందన్న రాజాసింగ్
- బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని ఆరోపణ
- ఈ ఓటమిపై బీజేపీ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న
- కాంగ్రెస్ నాయకులను చూసి బీజేపీ నాయకులు నేర్చుకోవాలని సూచన
- కిషన్ రెడ్డి, సంజయ్, లక్ష్మణ్‌లు బీజేపీ భ్రష్టుపట్టిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఫలితాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు కృషి చేస్తే, బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ నాయకులంతా ఏకతాటిపైకి వచ్చి నవీన్ యాదవ్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారని ఆయన అన్నారు. కానీ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని ఓడించేందుకే కొందరు బీజేపీ నాయకులు పనిచేశారని ఆరోపించారు. అందుకే కనీసం డిపాజిట్ కూడా దక్కలేదని అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ రాష్ట నాయకులను చూసి బీజేపీ నాయకులు చాలా నేర్చుకోవాలని సూచించారు. రాష్ట బీజేపీ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో భంగపాటు తప్పదని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ ఓటమికి బాధ్యులెవరో చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీని కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. వీరి కారణంగా పార్టీ అధికారంలోకి రావడం లేదని, పైగా పార్టీ కోసం పనిచేసిన వారిని ఎదగనీయడం లేదని ఆరోపించారు. తాను ప్రత్యేకంగా ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం లేదని, కానీ పార్టీ పరిస్థితి చూసి బాధతో ఈ మాటలు మాట్లాడుతున్నానని అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయకేతనం

**మొదటిపేజీ తరువాయి**

అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు.

**ఓటములనే మెట్లుగా చేసుకుని..**

2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19%) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



**నవీన్ యాదవ్ వివరాలు...**

- **పేరు:** వల్లాల నవీన్ యాదవ్
- **తండ్రి:** వి. చిన్నశ్రీశైలంయాదవ్
- **పుట్టిన తేదీ:** 17-11-1983
- **విద్య:** బీ.ఆర్క్
- **వృత్తి:** ఆర్కిటెక్ట్, స్థిరాస్తి వ్యాపారం
- **స్వస్థలం:** యూసుఫ్‌గూడ, హైదరాబాద్
- **సేవా కార్యక్రమాలు:** నవ యువ ఫౌండేషన్ పేరిట పలు సేవా కార్యక్రమాలు

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని
# ప్రజలు తిరస్కరించారు

**మొదటిపేజీ తరువాయి**



అని అన్నారు. దశాబ్దకాలం పాటు ఏ పని చేయని బీఆర్ఎస్ ఎంత తప్పుడు ప్రచారం చేసినా, జూబ్లీహిల్స్ ఓటర్లు విశ్వసించలేదని ఆమె వ్యాఖ్యానించారు.

ప్రజలతో పాటు మంత్రివర్గం, కార్యకర్తలు పటిష్ఠంగా నిలిచినందునే ఈ విజయఫలితం సాధ్యమైందని సీతక్క తెలిపింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పూర్తిగా లోకల్, బీసీ సమాజానికి చెందిన, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కావడం ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌పై ఆడినా, మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని ముందుకు తీసుకొచ్చినా, ఓటర్లు ప్రభావితం కాలేదని ఆమె చెప్పుకొచ్చారు.

గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు పెట్టుకున్నారని, కేటీఆర్ చేసిన బుల్డోజర్ ఆరోపణలను కూడా ప్రజలు నమ్మలేదని సీతక్క స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రజల ప్రయోజనాల కోసమేనని తెలిపారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించిన సీతక్క.. డ్రగ్స్, క్లబ్‌లు, పబ్‌ల సంస్కృతిని కేటీఆర్ ప్రోత్సహించాడని ఆరోపించారు. వీటికి పూర్తిగా తెరపడుతుందన్న సంకల్పంతోనే సీఎం రేవంత్ పనిచేస్తున్నారని, అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఆమె పేర్కొన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ, అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ విజయం వెనక ఉన్న ప్రధాన కారణాలని సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మంత్రి వ్యాఖ్యానించారు.

# MMC అంటే ముస్లిం మావోయిస్టు కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి**

దేశాన్ని పాలించిందని, కానీ ప్రజలకు ఆ పార్టీమీద క్రమంగా విశ్వాసం సన్నగిల్లుతోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చాలా రాష్ట్రాల్లో తుడిచిపెట్టుకుపోయిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ MMCగా మారింది. MMC అంటే ముస్లిం మావోవాది కాంగ్రెస్ అని ప్రధాని అన్నారు.

ప్రధాని మాట్లాడుతూ.. బీహార్‌లో జంగిల్‌రాజ్ అన్నప్పుడల్లా ఆర్జేడీ నుంచి ఎలాంటి వ్యతిరేకతా లేదని అన్నారు. బీహార్‌లో ఆ జంగిల్‌రాజ్ ఎప్పటికీ తిరిగిరాదని ప్రధాని స్పష్టం చేశారు. బీహార్ ప్రజలు వికసిత్ భారత్‌కు ఓటేశారని, బీహార్‌లో ఎన్డీఏ అతిపెద్ద విజయం సాధించిందని చెప్పారు. రికార్డుస్థాయిలో ఓటింగ్‌లో పాల్గొని ఎన్డీఏకు అద్భుత విజయం అందించిన ఓటర్లకు ప్రధాని మోడీ ధన్యవాదాలు తెలిపారు. జంగిల్‌రాజ్‌లో ఏం జరిగిందో అందరికీ తెలుసని అన్నారు. జంగిల్‌రాజ్‌లో దోపిడీ, అక్రమాలు, హింస ప్రజలకు అనుభవమే అని అన్నారు. ఈ విజయంతో ఎన్నికల సంఘంపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని చెప్పారు. ఒకప్పుడు బీహార్‌లో మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉండేదని, అరాచక శక్తుల కారణంగా ఎన్నికలు మధ్యాహ్నం 3 గంటలకే ముగిసిపోయేవి అన్నారు. కానీ ఇప్పుడు ప్రజలంతా స్వేచ్ఛగా, ధైర్యంగా వచ్చి రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొన్నారని వెల్లడించారు. జంగిల్‌రాజ్ పోవడంతోనే ఇది సాధ్యమైందని ప్రధాని స్పష్టం చేశారు.

సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో మరో పెద్ద చీలిక ఏర్పడుతుందని ప్రధాని మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరినీ ముంచివేస్తోందని దాని మిత్రదేశాలు కూడా ఇప్పుడు గ్రహించాయని చెప్పారు. 2024 ఎన్నికల తర్వాత ఆరు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయని, కానీ కాంగ్రెస్ పార్టీ 100 సీట్ల మార్కును కూడా దాటలేదని అన్నారు. ఈ రోజు ఒకే ఎన్నికల్లో ఎన్నికైన ఎమ్మెల్యేల సంఖ్య గత ఆరు ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచిన దానికంటే ఎక్కువగా ఉందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ రాజకీయాలకు పునాది ప్రతిపక్షమేనని ఆయన అన్నారు. పార్లమెంటు సమయాన్ని వృధా చేయడం, EVMలను ప్రశ్నించడం, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగం చేయడం, ఓటు దొంగతనం ఆరోపణలు చేయడం, కులం, మతం ఆధారంగా దేశాన్ని విభజించడం, శత్రువులను ప్రోత్సహించడం... కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల దృక్పథం లేదని విమర్శించారు. ఈరోజు ఉన్న కాంగ్రెస్ ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్ లేదా MMCగా మారిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం ఎజెండా దీనిపైనే ఆధారపడి ఉందని, అందుకే కాంగ్రెస్‌లో ఇప్పుడు ఒక ప్రత్యేక వర్గం ఉద్భవిస్తున్నదని అన్నారు. ఈ వర్గం ప్రతికూల రాజకీయాలతో అసౌకర్యంగా ఉందని ప్రధాని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్‌లో మరో పెద్ద చీలిక సంభవించే అవకాశం ఉందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ అందరినీ కలిపి ముంచివేస్తోందని ఆ పార్టీ మిత్రపక్షాలు కూడా అర్థం చేసుకోవడం ప్రారంభించాయని ప్రధాని అన్నారు. అందుకే బీహార్ ఎన్నికల సమయంలో తాను వారితో చెప్పానని, చెరువులో స్నానం చేయడం ద్వారా, వారు తమను తాము ముంచి, బీహార్ ఎన్నికల్లో ఇతరులను ముంచివేయడం సాధన చేస్తున్నారని ప్రధాని అన్నారు.



# అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

- జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారన్న టీపీసీసీ చీఫ్
- పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమన్న మహేశ్ కుమార్ గౌడ్
- రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి చోటు లేదన్న మహేశ్ కుమార్ గౌడ్



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి సెలవు ప్రకటించారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి చోటులేదని మరోసారి రుజువైందని అన్నారు. రానున్న రోజుల్లోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. నవీన్ యాదవ్‌ను గెలిపించిన ఘనత ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది అని అన్నారు.

# రెండేండ్ల పాలనకు ప్రజాతీర్పు

- కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి
- ప్రజల మద్దతు మాకు ఉంది
- ఫేక్ సర్వేలు, ప్రచారాలు ఆపాలి
- హైదరాబాద్ నుంచి ఎంతో ఆదాయం వస్తోంది
- ఈ నగరాన్ని మరింత బాగా తీర్చిదిద్దుతాం
- జూబ్లీహిల్స్ ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు వచ్చిన విజయం పార్టీకి పెద్ద ఊపిరి ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫలితాన్ని ప్రభుత్వంపై ప్రజలు వ్యక్తం చేసిన విశ్వాసంగా పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఆశించిన ఫలితాలు రాకపోయినా, గత రెండు సంవత్సరాల పాలనను ప్రజలు విశ్లేషించి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారన్నారు. 2023లో 39 శాతం, తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 42 శాతం, ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో 51 శాతం ఓట్లు రావడం ప్రభుత్వానికి లభిస్తున్న పెరుగుతున్న ఆదరణను చూపిస్తున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ రాష్ట్ర ఆదాయం కోసం ఎంత ముఖ్యమో రేవంత్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 65 శాతం వరకూ హైదరాబాదుపైనే ఆధారపడి ఉంటుందని, అందుకే నగరాన్ని సమస్యల రహితంగా తీర్చిదిద్దే పనిలో ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు. అయితే మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. కిషన్‌రెడ్డి నియోజకవర్గంలోనే బీజేపీ ఓట్లు భారీగా తగ్గాయన్న అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజలు కేంద్రం వైఖరిని గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై మాట్లాడిన సీఎం, కేటీఆర్ ఇంకా అహంకారం, అసూయతోనే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పదవులు శాశ్వతం కావని, ఫేక్ సర్వేలు, ఫేక్ వార్తలతో భ్రమలో ఉండకూడదని సూచించారు. జూబ్లీహిల్స్ విజయంలో ఎంఐఎం మద్దతు కూడా కీలకమైందని, మిమ్మల్ని మద్దతిస్తున్నందుకు అసదుద్దీన్ ఒవైసీకి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న కేబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరని, ఆయన ఆరోగ్యం కూడా సహకరించడం లేదని రేవంత్ చెప్పారు. వచ్చే పదేళ్ల పాటు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నిక ఫలితం హైదరాబాద్‌లో రాజకీయ సమీకరణలను మార్చే సూచనగా కనిపిస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాత కర్తలు

- సింగాటం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



గజ్వేల్ మండలంలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో భారత దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించిన అనంతరం జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత నిర్మాణ కర్తలనీ, వారి శ్రేయస్సు లక్ష్యంగా, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మనమందరం కలిసి పనిచేసి, వారి అభివృద్ధిలో మనము భాగస్వాములు కావాలని తెలియజేశారు .ఈ సమావేశంలో భాగంగా తల్లి దండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థులు ప్రగతిపై చర్చించడం జరిగిందని చదువు లో వెనుకబడిన విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విద్యను అందించే విధంగా మా ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుకునూరి శేఖర్, యశోద కృష్ణ, వసంత, రవీనా, గ్రామ ప్రజలు అనిత నిర్మల స్వప్న కవిత రేణుక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భోలక్ పూర్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్..



- ఫ్యాన్సీ డ్రెస్సుల్లో మెరిసిన చిన్నారులు

సికింద్రాబాద్, నవంబర్ 14 ( సిద్దిపేట పవర్ ):




మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్బంగా శుక్రవారం భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ చిన్నారి విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ లలో చాచా నెహ్రూ,రాణి రుద్రమదేవి,డాక్టర్స్ ,నర్సులు,పోలీస్ , రైతులుగా,వివిద రాష్ట్రాల ఆహార్యం ధరించి చేసిన ర్యాంప్ వాక్ అందరిని ఎంతో ఆకర్షించింది.సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ...పిల్లలు క్రమశిక్షణతో చదువుకుంటూ భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. హెడ్ మిస్ట్రెస్ డా.మంచాల వరలక్ష్మీ,టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనం

పీసీసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ

సికింద్రాబాద్, నవంబర్ 14 ( సిద్దిపేట పవర్ ):




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి ప్రతీక అని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. సనత్‌నగర్‌లో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ఆమె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఫలితాలిస్తున్నాయనే దానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీరహిత రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగ నియామకాలు వంటి పథకాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. రైతాంగానికి తీసుకున్న నిర్ణయాలు గ్రామీణ ప్రాంతాల్లో మంచి ఫలితాలు ఇస్తున్నాయని వెల్లడించారు. బీఆర్ఎస్ దశాబ్ద కాలం ఏమీ చేయలేదని, తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం విఫలమైందని నీలిమ విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక బీసీ నాయకుడు కావడం, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిత్వం కూడా విజయంలో కీలకమైందని తెలిపారు. బీఆర్ఎస్ రగిలించిన సెంటిమెంట్ కూడా ప్రజలను ప్రభావితం చేయలేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ చేసిన బుల్డోజర్ ప్రచారం నమ్మకపోవడంతో ప్రజలు నవీన్ యాదవ్‌కే అధికారం అప్పగించారని అన్నారు.మతం పేరుతో ప్రజలను విడదీసే బీజేపీకి డిపాజిట్ కూడా రాలేదని, వారి ఆటలు తెలంగాణలో సాగవని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఈ విజయమే ప్రతిఫలమని నీలిమ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న కిరాణా షాప్ ను సీజ్ చేసిన పోలీసులు.

దుబ్బాక సిద్దిపేట పవర్ నవంబర్ 14. ప్రతినిధి



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిద్దిపేట వన్ టౌన్ డి.ఐ మొగిలి తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట వన్ టౌన్ పరిధిలో రేణుక నగర్ సిరిసిల్ల రోడ్ ఎల్లమ్మ గుడి వద్ద, నూకల నాగలక్ష్మి(55) తన కిరాణా షాపులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్టు పోలీసులు సమాచారం తెలుసుకొని ఈ మేరకు తనిఖీల్లో మద్యాన్ని స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసి అట్టి కిరాణా షాప్ ని మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది, సిద్దిపేట వన్ టౌన్ డి.ఐ మొగిలి, ఎస్సై నవత, శ్రీనివాస్ రెడ్డి షాపును సీజ్ చేయడం జరిగినది. పట్టణంలో ఎవరు కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం విక్రయించినచో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడుతుందని డి.ఐ మొగిలి హెచ్చరించారు.

# తెలంగాణ లోని యుక్త వయస్సు వారిలో పెరుగుతున్న ప్యాంక్రియాటిక్ క్యాన్సర్

- మెడికవర్ హాస్పిటల్ వైద్య నిపుణుల వెల్లడి
- ఆసుపత్రిలో ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్ ప్రారంభం

సికింద్రాబాద్, నవంబర్ 14 ( సిద్దిపేట పవర్ ):




తెలంగాణలో యువ వయస్సు వారిలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నట్లు సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మెడికవర్ హాస్పిటల్స్ ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్స్ ను ప్రారంభించినట్లు తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 35-50 ఏళ్ల మధ్య వయోజనుల్లో ఈ సైలెంట్ కిల్లర్ గణనీయంగా పెరుగుతున్నట్టు వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. లక్షణాలు ఆలస్యంగా కనిపించడం వల్ల రోగులు క్లిష్టమైన చివరి దశలోనే ఆస్పత్రులను చేరుతున్నారని నిపుణులు పేర్కొన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం 15,000 కేసులు నమోదవుతుండగా, తెలంగాణలో ఈ వ్యాధి పెరుగుదలకు అనారోగ్యకర జీవనశైలి, ఊబకాయం, డయాబెటిస్, ధూమపానం, మద్యం వంటి కారణాలు ప్రధానంగా ఉన్నాయని వైద్యులు తెలిపారు. స్క్రీనింగ్, అవగాహన లోపం కూడా పెద్ద సమస్యగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మెడికవర్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆంకాలజీ, హెపటోప్యాంక్రియోబిలియరీ శస్త్రచికిత్స విభాగాలు కలిసి ప్రత్యేక క్లినిక్స్ ను ఏర్పాటు చేశాయి. డా. కృష్ణగోపాల్ భండారి, డా. సంతోష్ ఎం. నారాయణ్‌కర్, డా. అజయ్ శేషరావు షిండే, డా. పవన్ అడ్డాల తదితరులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా వాక్‌థాన్, ఉచిత స్క్రీనింగ్ శిబిరాలు, యువ వైద్యుల కోసం శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఆరంభ దశలో గుర్తింపు మాత్రమే ప్రాణ రక్షక మార్గం అని వైద్యులు సూచించారు.

# నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి

చేర్యాల, నవంబర్ 14 (సిద్దిపేట పవర్)




సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 16న జరిగే సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు ఈరోజు చేర్యాల సిఐటియు ఆఫీసులో జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే సంఘం సిఐటియు అని ఆయన అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వలన కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాల వలన సాధించుకున్నటువంటి ట్రేడ్ యూనియన్ చట్టం పారిశ్రామిక వివాదాల చట్టం ఉద్యోగుల బీమా చట్టం (ఈఎస్ఐ) ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) గ్రాడ్యుటి చెల్లింపుల చట్టం బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల చట్టాలతోపాటు 29 రకాల కార్మికుల హక్కుల రక్షణ కోసం చేసినటువంటి చట్టాలను రద్దు చేయడము దుర్మార్గమని పనిగంటలను ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచడం కార్మికుల శ్రమ దోపిడి చేయడమేనని ఆయన అన్నారు. ఈనెల 16 ఆదివారం రోజున జరిగే సిఐటియు సిద్దిపేట జిల్లా నాలుగో మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మమ్మద్ షఫీ రాళ్ల బండి నాగరాజు పోతిరెడ్డి రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బీహార్‌లో బీజేపీ ఘన విజయం – సిద్ధిపేటలో సంబరాల హోరు

సిద్దిపేట పవర్




బీహార్ రాష్ట్రంలో బీజేపీ ఘన విజయం సాధించడంతో సిద్దిపేట బీజేపీ నాయకులు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయ పరంపర ఆగకుండా కొనసాగుతోందని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న గట్టి విశ్వాసమే అన్ని రాష్ట్రాల్లో పార్టీకి స్పష్టమైన ఆధిక్యాన్ని తీసుకువస్తోందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలతో ప్రచారం చేసినప్పటికీ ప్రజలు నమ్మకాన్ని చూపలేదని, పలుచోట్ల డిపాజిట్లు కూడా రాలేని స్థితికి చేరిందని ఆయన విమర్శించారు. రాబోయే 2029 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీని విశ్వసించి భారీ మెజార్టీతో గెలిపించిన బీహార్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్,కసనగొట్టు సంతోష్,గుండ్ల జనార్ధన్,కెమ్మసరం సంతోష్, పవన్,గందె సంతోష్,బంధారం కనకరాజ్,గడిచర్లపల్లి శ్రీనివాస్,చంది సత్యనారాయణ,ఎర్వ గణేష్,సురేష్,సాయిబాబా,మహేందర్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతి

- బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కానుక

**నంగునూరు, నవంబర్ 14 (సిద్దిపేట పవర్)**




బాలల దినోత్సవ సందర్భంగా నర్మెట ప్రాథమిక పాఠశాల లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతి గదిని రూపొందించి, అట్టి తరగతి గదిని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి ఈ ప్రీ ప్రైమరీ తరగతి గదులు ఎంతగానో దోహదపడతాయని అదేవిధంగా మన పాఠశాలను ఇంత చక్కగా రూపుదిద్దుకోవడం అంటే చాలా గొప్ప విషయమని కొనియాడారు. పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనిష్ కుమార్ మాట్లాడుతూ మన గ్రామాల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడంలో సమాజం బాధ్యత ఎంతగానో ఉంటుందని ఈ గ్రామంలో చాలామంది పాఠశాల అభివృద్ధికి దోహద పడుతున్నారని అనేక సౌకర్యాలను దాతల ద్వారా సమకూర్చుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బాలల దినోత్సవం.

- ముఖ్య అతిధిగా పోలీస్ కమీషనర్ విజయ్ కుమార్.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్ 14. ప్రతినిధి**



శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల దినోత్సవ వేడుకలకు కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏం. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ శారదా, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎంఅండ్ఎచ్ఓ ధనరాజ్, డిపిఓ వినోద్ కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సాయి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని కృప భవనం, బాలసదనం, ఆశా జ్యోతి, శిశు గృహ, నిషన్ బాలసదనం పిల్లలు పాల్గొన్నారు. బాలసదనం చిన్నారుల నృత్య ప్రదర్శన తో అలరించారు. నిషన్ బాలసదనం పిల్లలు భగవద్గీత శ్లోకాలు ఆలకించారు. బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ జయంతిని పురస్కరించుకుని వారికి చిన్నారులు అంటే అమితమైన ఇష్టం సందర్భంగా ఈ రోజు బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం బాగా తీసుకోవాలనీ రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు. ఎప్పుడూ సేఫ్టీ గా ఉండాలంటే మీరు సమాజం లో అసభ్యంగా ప్రదర్శించే ప్రక్రియలను గుర్తించేలా పిల్లలకు గుడ్ మరియు బ్యాడ్ టచ్ ల గూర్చి తెలపాలని అధికారులకు తెలిపారు. మీ పాఠశాల, గురుకుల, సమాజంలో కానీ ఎక్కడ ఎలాంటి నేరాలు నమోదైన ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన 100 కి డయల్ చెయ్యాలని తెలిపారు. చైల్డ్ కేర్ సెంటర్ లో ఉంటున్నామని బ్యాడ్ ఫీలింగ్ ఉండకుండదనీ మీ కోసం ప్రభుత్వం వివిధ ఏజెన్సీలు ప్రోత్సాహం వారి సహకారంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. రోజు సమాజం లో జరిగే విషయాలు తెలుసుకోవడం కోసం న్యూస్ పేపర్స్, పలువురు పుస్తకాలు చదవాలనీ తెలుగు, ఇంగ్లీష్, హిందీ పలు భాషలు, చుట్టు పరిసరాలలో జరుగుతున్న విషయాలు నేర్చుకోవాలని నా యొక్క విజ్ఞప్తి. సబ్జెక్ట్ జ్ఞానం కాకుండా బయట విషయాలు సైతం నేర్పించాలని ప్రతి అధికారికి తెలిపారు. ప్రతి ఒక్కరికి జీవితలో ఎలా ఉండాలనుకుంటున్నారో ఒక కల ఉండాలనీ. ఆ కలనుసాకారం చేయడంకోసం ప్రతి రోజు కష్టపడితే లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. మేము కూడా క్విజ్, పేపర్స్, బయట కాంపిటీషన్ అన్ని చూసుకుంటూ చదువుకుని ఈ స్థాయికి వచ్చాము. ఆ భద్రత భావంతో ఉండకుండదు సమాజంలో చాలా అవకాశాలు ఉన్నాయి మంచి పేరు, లక్ష్యాన్ని చేరుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో చేరుకోవాలని బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు పిల్లలు ఆటలు బాగా ఆడాలనీ మంచి ఆహారాన్ని కడుపునిండా తినాలని, మంచిగా నిద్రపోవాలనీ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని సమయం వృధా చేయకుండా చదవాలని తెలిపారు.అనంతరం బాలికల సంరక్షణకు సంబంధించిన పలు పోస్టర్ లను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు పట్టం బీసీ వాదానికి ప్రజల బలమైన తోడు.

- నవీన్ యాదవ్ ఘన విజయం...
- బిఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు.
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ డంఖ కొనసాగిస్తుంది.
- కాంగ్రెస్ అధ్యక్షులు బాసం గారి కన్నా రెడ్డి పెద్ద చెప్పాలా గ్రామ నాయకులు మరియు
- మిడిదొడ్డి పెద్ద చెప్పాలా గ్రామ నాయకులు.

**సిద్దిపేట పవర్ న్యూస్ మిరుదొడ్డి.నవంబర్ 14.**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఘన విజయం దక్కడం ప్రజల్లో కాంగ్రెస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరోసారి చాటిందని. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాసంగారి కన్నారెడ్డి అన్నారు. పెద్ద చెప్పాలా మాజీ అధ్యక్షులు నంబర్ నర్సింలు సీనియర్ నాయకులు సామిల్ అక్క రాజు భూపాల్ ముత్యంపేట యాదగిరి కరుణాకర్ అశోక్ ముత్యంపేట అంజయ్య పిట్ల లక్ష్మి గౌర్రె ఎల్లేష్ మాసపురం బిక్షపతి జగ్గ స్వామి కార్యకర్తల తో కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు పట్టం బీసీలు ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పారు.

- నవీన్ యాదవ్ ఘన విజయం... బిఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు.
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి కొనసాగిస్తుంది.
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.
- జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్14 ప్రతినిధి**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఘన విజయం దక్కడం ప్రజల్లో కాంగ్రెస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరోసారి చాటిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు.అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో నవీన్ యాదవ్ విజయాన్ని నాయకులు, కార్యకర్తల తో కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభ్యర్థులను ప్రకటించే వరకు ముందంజలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తరువాత కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు టికెట్ ప్రకటించిన తరువాత వెనుకబడిందని తెలిపారు. "బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపిన చిత్తశుద్ధికి ప్రజలు స్పందించి,ఆదరించి బీసీ వాదాన్ని బలపరిచారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ ముందు వరకూ 'మేమే గెలుస్తున్నాం' అని చెప్పి, పోలింగ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం వారి ఓటమిని ముందుగానే అంగీకరించినట్టే అయిందని తెలిపారు. సోషల్ మీడియాలో చేసిన అసత్య ప్రచారాలు ప్రజలను మభ్యపెట్టలేకపోయాయి" అని పేర్కొన్నారు.ప్రజలు అభివృద్ధి, ప్రజా పాలన పట్ల నిబద్ధత చూపుతున్న కాంగ్రెస్‌ను నమ్మారనీ, అందుకే విజయం ఖరారైందని పాతూరి వెంకటస్వామి గౌడ్, ఏలూరి కమలాకర్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మాజీ సర్పంచ్ పెరిక మధు, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడా వెళ్లి దేవస్థానం డైరెక్టర్లు వెలుపుల యాదగిరి



ముదిరాజ్, కడవెరుగు నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం, ఉపాధ్యక్షులు పల్లె అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న సురేందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, బొమ్మెర శ్రీధర్, ఉత్తం నరేష్, జీడిపల్లి రమేష్, బోయిని పరశురాములు, మారి దుబ్బరాజు, తిప్పన బోయిన స్వామి, తిప్పనబోయిన పున్నవ్వ తిప్పనబోయిన విజయ, పల్లె దేవానంద్ పెద్ద ఎత్తున నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ విజయంతో రేవంత్ పాలనపై ప్రజల ముద్ర

- సాదుల పవన్ కుమార్

**నంగునూరు, నవంబర్ 14 (సిద్దిపేట పవర్)**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో మునిగిపోయాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ తన సమీప ప్రత్యర్థిపై 24 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం రాజకీయ వర్గాల్లో విశేష చర్చనీయాంశమైంది. ఈ ఫలితాలు కేవలం ఉప ఎన్నికలకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపేలా ఉన్నాయని నాయకులు భావిస్తున్నారు. ఈ విజయోత్సాహాన్ని పురస్కరించుకొని సిద్ధిపేట్ జిల్లా నంగునూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సాదుల పవన్ కుమార్, మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ పాల్గొని కార్యకర్తలతో కలిసి విజయోత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాదుల పవన్ కుమార్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పుకు నాంది పలికాయన్నారు. ప్రజలు స్పష్టంగా బీఆర్ఎస్ పార్టీని తిరస్కరించి, "ఇక విశ్రాంతి తీసుకోవాలి" అనే సంకేతం పంపారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలోనూ బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పూర్తిగా నిరాకరించారని, ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో కూడా అదే ధోరణి మరోసారి కనబరచారని గుర్తించారు. ఈ తీర్పుతో రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఇకపై రాజకీయ స్థలం లేదని ప్రజలు స్పష్టం చేశారని ఆయన అన్నారు. అలాగే నవీన్ యాదవ్ విజయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రధాన కారణమని సాదుల పవన్ పేర్కొన్నారు. బీసీ వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థిని నిలబెట్టిన కాంగ్రెస్ నిర్ణయం ప్రజలకు నచ్చిందని తెలిపారు. నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా బీసీ వర్గాల నమ్మకాన్ని కాంగ్రెస్ మరింత బలపర్చుకున్నట్లయిందన్నారు. ఈ విజయం కోసం మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు, ప్రతి స్థాయి కార్యకర్తలు కలిసి సమన్వయంగా కృషి చేశారని గుర్తించారు. ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం 100 అసెంబ్లీ స్థానాలను గెలుచుకోవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కనీసం పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని, ప్రజలు ఇప్పటికే ఇచ్చిన తీర్పు దానికి పునాది వేసిందని చెప్పారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం, సంక్షేమ పథకాలపై సంతృప్తి ఈ ఉప ఎన్నికల్లో ప్రతిఫలించిందని వివరించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు పట్టం–బీసీ వాదానికి ప్రజల బలమైన తోడు

- నవీన్ యాదవ్ ఘన విజయం... బిఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు.
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ డంఖ కొనసాగిస్తుంది. కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ మరియు మిడిదొడ్డి గ్రామ అధ్యక్షులు మద్దెల సుదర్శన్.

**సిద్దిపేట పవర్ న్యూస్ మిరుదొడ్డి.నవంబర్ 14.**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఘన విజయం దక్కడం ప్రజల్లో కాంగ్రెస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరోసారి చాటిందని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ మిరుదొడ్డి గ్రామ అధ్యక్షులు మద్దెల సుదర్శన్ ఉపాధ్యక్షులు రంగమైన రామకృష్ణ అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో నవీన్ యాదవ్ విజయాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంజరి సురేష్ నేరండ్ల భూమాగౌడ్ జిగ్రీ ప్రశాంత్ బుజ్జి గణేష్ ఎర్రోళ్ల నరసింహులు ముక్క పల్లి రాజు మొగుళ్ళ కుమార్ మద్దెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# దుబ్బాక మండలం పోతారం గ్రామంలో చోరీ.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్ 14. ప్రతినిధి**

దుబ్బాక మండలంలోని పోతారం గ్రామంలో గురువారం అర్ధరాత్రి సమయంలో చోరీ ఘటన చోటుచేసుకుంది. పోతారం గ్రామానికి చెందిన జాల దేవరాజ్ గురువారం తన కుటుంబ సభ్యులతో బాసర దేవస్థానానికి దర్శనానికి వెళ్ళాడు. శుక్రవారం ఉదయం వచ్చి చూడగా ఇంటి తాళాలు పాలగొట్టి ఉండడం గమనించాడు. దీంతో కంగారు పడ్డ దేవరాజ్ కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. ఏసిపి రవీందర్, సీఐ పాలెపు శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకొని



దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. దేవరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 10 తులాల బంగారం, రెండు లక్షల 40 వేల నగదు చోరీకి గురైందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కీర్తి రాజు తెలిపారు.

# జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ ఘనంగా విజయం తో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

- **కాంగ్రెస్ నాయకులు స్వీట్స్ తినిపించు**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతి-నిధి :**

జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపుతో జగదేవపూర్ మండలం కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గజ్వెల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ కార్యకర్తలకు దిశ నిర్దేశం తో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుండి నడిచారాని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలిపించెనారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుబత్తుల మల్లేశం మాజీ సర్పంచులు కొంపల్లి కర్ణాకర్ రాజిరెడ్డి గాల్ రెడ్డి గుబ్బ శ్రీనివాస్ రావు దయాకర్ రెడ్డి చిక్కుడు సుధాకర్ ఆంజనేయులు మిట్టపల్లి వెంకటేష్ సయ్యద్ మునీర్ అజీజ్ దండే వెంకట్ మునీర్ పాషా చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణానగర్ కాలనీలో ఐటీ ఉద్యోగి ఆత్మహత్య

- **కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం...**

**సికింద్రాబాద్, నవంబర్ 14 ( సిద్దిపేట పవర్) :**





గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో చోటుచేసుకున్న విషాద ఘటనలో యువ ఐటీ ఉద్యోగి విశాల్ గౌడ్ (28) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై తండ్రి సుర్వి శ్రీనివాస్ గౌడ్ గాంధీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్స్పెక్టర్ బోస్ కిరన్ తెలిపిన వివరాల ప్రకారం... కృష్ణానగర్ కాలనీలో నివసించే శ్రీనివాస్ గౌడ్‌కు ఇద్దరు కుమారులు ఉండగా, పెద్ద కొడుకు 12 ఏళ్ల క్రితం మరణించాడు. చిన్న కుమారుడు విశాల్ గౌడ్ టీసీఎస్‌లో ఉద్యోగం చేస్తూ, 2023 డిసెంబర్‌లో నవ్య అనే యువతితో వివాహం చేసుకున్నాడు. వివాహం తర్వాత దంపతుల మధ్య తరచూ కలహాలు జరిగేవని, పెద్దల సమక్షంలో అనేక సార్లు పరిష్కరించినా మళ్లీ మళ్లీ విభేదాలు తలెత్తాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో కోడలు తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని ఆయన తెలిపారు.రెండు నెలల క్రితం కోడలు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ఉప్పల్ పోలీసుల నుంచి విశాల్‌కు కాల్ రావడంతో అతను కౌన్సెలింగ్‌కు హాజరయ్యాడు. అనంతరం కేసు నమోదు అయ్యిందని, స్టేషన్‌కు రమ్మని మరోసారి ఉప్పల్ పోలీసులు ఫోన్ చేశారని తండ్రి వివరించారు. ఈ పరిణామాలతో తీవ్ర ఒత్తిడికి గురైన విశాల్ గత రెండు రోజులుగా డిప్రెషన్‌లోకి వెళ్లాడని తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో తన గదిలోకి వెళ్లిన విశాల్ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపు పగులగొట్టి చూడగా, అతను సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఉన్నట్లు గమనించారు. వెంటనే అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. భార్య నవ్య దురాలవాట్లు, చేసిన టార్చర్ తోనే విశాల్ చనిపోయినట్లు కుటుంబసభ్యులు ఆరోపించారు. భర్త అంత్యక్రియలకు భార్య నవ్య గాని ఆమె తరపున ఎవరు రాలేదని వారు పేర్కొన్నారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీ బిడ్డకు పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు

- **సీపీఐ మద్దతుతో కాంగ్రెస్ ఘన విజయం**

**చేర్యాల, నవంబర్ 14 (సిద్దిపేట పవర్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సీపీఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల శుక్రవారం చేర్యాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ సీనియర్ నేత, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య లు మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అని మిత్ర పక్షాల ఐక్యతే మా బలం రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సీపీఐ పార్టీ మద్దతు ఇచ్చి గెలుపు కోసం కృషి చేసిందని తెలిపారు. ఈ స్నేహం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటూనే, అవసరమైనప్పుడు నిర్మాణాత్మక సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికల గెలుపు మతోన్మాద బిజెపి, అవినీతికర బీఆర్ఎస్ కు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాపాలనే విజయం సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, ఆరే సాయిలు, కొలిపాక వెంకటయ్య, సిపిఐ మండల నాయకులు నంగి కనకయ్య, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, ఎగుర్ల ఎల్లయ్య, శ్రీరామ్ మహేష్, ఎండి.జహులామద్దీన్, పాక నవీన్, రమేష్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనం చేసిన వ్యక్తికి ఆరు నెలలు కఠిన కారాగార శిక్ష విధించిన గజ్వేల్ మెజిస్ట్రేట్ స్వాతి

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

ఈ సంవత్సరం మే నెలలో ఆగస్టు నెలలో జగదేవపూర్ మండలం లోని తీగుల్, పీర్లపల్లి గ్రామాల్లో జరిగిన నాలుగు దొంగతనాల కేసులో జగదేవపూర్ పోలీసులు ఛత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన రాహుల్ సౌన్వాని అనే వ్యక్తిని అరెస్టు చేసి సొత్తు రికవరీ చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది. జగదేవపూర్ ఎస్సై కృష్ణారెడ్డి పూర్తి సాక్షదారాలు సేకరించి కోర్టులో సమర్పించి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా పూర్తి విచారణ అనంతరం మెజిస్ట్రేట్ స్వాతి నిందితునికి ఆరునెల కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది.ఈ కేసులలో శిక్ష పడే విధంగా కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీస్ నరేష్ లను సి పి అభినందించారు.



# పప్పు రవన్నకు ఘనంగా సన్మానం

**సిద్దిపేట**

సిద్దిపేట పట్టణంలో ఇటీవల నిర్వహించిన సిద్దిపేట ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన కాసన గ భారీ మెజార్టీతో ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన కాసనగొట్టు రవీందర్ (పప్పు రవన్న) ను పట్టణంలోని ఎస్టిడి వద్ద టీఎన్జీవో అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు గ్యాదర్ రవీందర్, సద్ది నాగరాజు, వడ్లకొండ సాయి, కుమారస్వామి,జర్నలిస్టులు రంగదాంపల్లి శ్రీనివాస్ గౌడ్, తదితరులు గురువారం ఘనంగా సన్మానించారు. తనకు మద్దతు తెలిపి తనకు ఓటు వేసి గెలిపించిన సంఘ సభ్యులకు, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి



ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పప్పు రవి తెలిపారు.

# కాంగ్రెస్ విజయం. పలుగు గడ్డలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా జగదేవపూర్ మండలం లోని పలుగు గడ్డ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్మ వెంకటేష్ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్తారీ , ఐలయ్య,ఎల్లేష్, కరుణాకర్, నారాయణ , కనకయ్య, సుధాకర్, సురేష్, ప్రశాంత్, వెంకట్, కనకయ్య, నరసింహులు, కనకయ్య ,బాలయ్య ,లచ్చయ్య ,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

